విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 11, ఫిబ్రవరి 2025

నోరు అదుపులో పెట్టుకోవాలి

విశాలాంధ్ర-రాప్తాడు: మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు. రెండు రోజులుగా వారు చేస్తున్న వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. అనంతపురం నగరంలోని తన నివాసంలో సోమవారం మీడియాతో మాట్లాడారు. కనగానపల్లి మండలం గుంతపల్లి గ్రామంలో వ్యక్తిగత కారణాలతో జరిగిన గొడవను రాజకీయం చేస్తూ మా కుటుంబంపై విమర్శలు చేయడం ఏంటని ప్రశ్నించారు. ఈ ఘటనలో రెండు వైపుల వారికి గాయాల య్యాయని, దానిని మేము వైసీపీ చేసిన దాడిగా చెప్పలేదన్నారు. వ్యక్తిగత కారణాలతో గొడవ పడితే టీడీపీకి, పరిటాల కుటుంబానికి ఆపాదిస్తారా అంటూ నిలదీశారు. గత ఐదేళ్లలో మీరు ఎన్ని దాడులు చేశారో, ఎంత మంది మీద అక్రమ కేసులు పెట్టించారో అందరికీ తెలుసన్నారు. పైగా పోలీసుల గురించి, పోలీస్ వ్యవస్థ గురించి ప్రకాష్‌రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. అన్ని వ్యవస్థల్ని మీ స్వార్థం కోసం వాడుకోలేదా అని ప్రశ్నించారు. గోరంట్ల మాధవ్ ఇప్పుడు నిద్రలేచి కబడ్దార్ అంటూ అరుస్తున్నారని ఫైర్ అయ్యారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-గార్లదిన్నె: మండల పరిధిలోని పోలీస్ స్టేషన్‌లో సోమవారం విశాలాంధ్ర 2025 నూతన క్యాలెండరును విశాలాంధ్ర రిపోర్టర్ ఆర్‌కె విశ్వనాథ ఆధ్వర్యంలో సీఐ కౌలుట్లయ్య ఆవిష్కరించారు. పత్రికా ప్రపంచంలో విశాలాంధ్ర దినపత్రికకు పాఠకుల మదిలో ప్రత్యేక గుర్తింపు ఉందని సీఐ కౌలుట్లయ్య అన్నారు. సీఐ మాట్లాడుతూ విశాలాంధ్ర పత్రిక బడుగు, బలహీన వర్గాల సమస్యల పరిష్కారం కోసం అక్షర రూపంలో 72ఏళ్లుగా వార్తలను సమాజానికి అందిస్తోందని వెల్లడించారు.

అవకాశాలు నిధి – మెకానికల్ ఇంజనీరింగ్

విశాలాంధ్ర-జెఎన్టియుఏ : అవకాశాలు అనేది మెకానికల్ ఇంజనీరింగ్ అని జెఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పి.చెన్నారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో. అవగాహన సదస్సు కియా మోటార్స్ అసిస్టెంట్ మేనేజర్ హెచ్‌ఆర్ జి.అశోక్ విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన పరిశోధనలు చేయడానికి, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. డాక్టర్ కే.కళ్యాణి రాధా మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో ఉన్న అన్ని అవకాశాలను గురించి విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఆచార్యులు కే.హేమచంద్రా రెడ్డి, డా.డి.శ్రీనివాసన్, డా బి.ఓం ప్రకాశ, భోధన, భోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య పరీక్షలు..

విశాలాంధ్ర-యాడికి : మండల పరిధిలోని నిట్టూరు గ్రామంలో సోమవారం తాడిపత్రి డివిజన్ జిపియంవోవో మధుసూదన రాజు జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా సివిల్ సర్జన్ డాక్టర్ సైదన్న ఆదేశాల మేరకు 43 మంది గ్రామస్తులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి ఆపరేషన్ అవసరం ఉన్న నలుగురిని గుర్తించారు. మందులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో 104 డీఈఓ ఏ.అనిల్ యం పీహెచ్‌ఏలు మద్దిలేటి బీ.సరస్వతీ, పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీల్లో ప్రతిభ

విశాలాంధ్ర-శింగనమల : రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలను విజయవాడలోని మన కళ్యాణ వేదికలో విశ్వం ఎడ్యుటెక్ సంస్థ ఆధ్వర్యంలో విశ్వం ఎడ్యుటెక్ సంస్థ సీఈఓ హరిచరణ్, రాయలసీమ జోనల్ మేనేజర్ శివాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలలో రాష్ట్ర వ్యాప్తంగా 975 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. శింగనమల ఏఎన్‌ఆర్ స్కూల్ విద్యార్థులు అబాకస్ సీనియర్ విజువలైజేషన్ విభాగంలో 5వ తరగతి విద్యార్థి బి.రవి వరుణ్‌యాదవ్, కన్సలేషన్ ప్రైజ్, స్టార్ జూనియర్స్ విభాగంలో రెండవ తరగతి విద్యార్థిని బి.భాగ్యోదయ స్టార్ ఛాంపియన్ షిప్‌ప్రైజ్ సాధించినట్లు స్కూల్ కరస్పాండెంట్ వై.ఆంజనేయరెడ్డి తెలిపారు.

ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

విశాలాంధ్ర-అనంతపురం క్రైం: బుక్కరాయసముద్రం మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న అన్ని అంగన్వాడి సెంటర్లు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రైవేట్ జూనియర్ కళాశాల, సెంట్రల్ యూనివర్సిటీ, వ్యవసాయ పాలిటెక్నిక్ కాలేజీ రెడ్డిపల్లి, పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్లను ఆదివారం వైద్యాధికారిని డాక్టర్ తెహర్నిశ పంపిణీ చేశారు. ఎంపీడీవో కార్యాలయం దగ్గర ఉన్న అంగన్వాడి కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. బుక్కరాయసముద్రం మెయిన్ స్కూల్‌లో సర్పంచ్ కుమారి పార్వతి పిల్లలకు ఆల్బెండజోల్ (400 ఎంజి) మాత్రలు వేశారు. మిగిలిన వారికి 17న అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు.

విద్యుత్ మోటార్ కేబుల్ అపహరణ

విశాలాంధ్ర-శింగనమల : మండల కేంద్రంలోని మాలకొండ వద్ద ఉన్న పంచాయితీ మోటర్ విద్యుత్ కేబుల్ వైర్లు ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. రెండు రోజుల క్రితం మండల కేంద్రంలోని దుర్గ ఆంజనేయ స్వామి వద్ద ఉన్న పంచాయతీ మోటర్ కేబుల్ 150 మీటర్లు విద్యుత్ కేబుల్ వైర్లు చోరీ చేశారు. వరుసగా దొంగలు చోరీకి పాల్పడుతూ సవాల్ విసురుతున్నారు. చిన్నమట్ల గొంది,పెద్దమ్మట్ల గొంది గ్రామాలలో వరసగా కేబుల్ వైర్ల దొంగలు చోరీలు చేస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టి కేబుల్ దొంగలను పట్టుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తాడిపత్రి : సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని జయప్రదం చేయాలని బంజారా గిరిజన సమాఖ్య నియోజకవర్గ ఇన్‌చార్జి ముడావత్ రాంబాబు నాయక్ పిలుపుఇచ్చారు. పట్టణంలోని బంజారా గిరిజన సమాఖ్య కార్యాలయంలో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఫిబ్రవరి 13,14,15వ తేదీలలో బంజారాల కాశీ సేవా గఢ్లో బంజారాల ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను బంజారాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.. సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ ఆయన బాటలో నడవాలన్నారు.

ఉచిత షుగర్ పరీక్ష శిబిరం

విశాలాంధ్ర-తాడిపత్రి : పట్టణంలోని అమ్మవారిశాలలో వాసవి క్లబ్ కే.సి.జి.ఎఫ్ ఫ్యామిలీస్ ఆధ్వర్యంలో సోమవారం వాసవి క్లబ్ సభ్యులు ఉచిత షుగర్ పరీక్ష మెగా శిబిరం ఏర్పాటు చేశారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సి.శ్రీవాణి పర్యవేక్షణలో ప్రముఖ ల్యాబ్ వారి సహకారంతో 45 మందికి షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. వాసవి క్లబ్ కేసిజిఎఫ్ ఫ్యామిలీ ఫ్యామిలీస్ క్లబ్ జోన్ వన్ చైర్ పర్సన్ అచ్యుత నాగేంద్ర గుప్త వాసవి క్లబ్ ప్రెసిడెంట్ కాసంశెట్టి శ్యాం ప్రసాద్ సెక్రెటరీ కొప్పురపు కుమార ట్రెజరర్ జైనీ శేషఫణి, డిస్టిక్ గవర్నర్ సుబ్బరామయ్య పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇళ్ల నివేశ స్థలాలు ఇవ్వాలి..

- సెంటు స్థలం వద్దు 2 సెంటు స్థలం ముద్దు
- గుత్తిలో సీపీఐ ఆధ్వర్యంలో ర్యాలీ
- ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్

విశాలాంధ్ర-గుత్తి : సిపిఐ మండల కార్యదర్శి రాందాసు పట్టణ కార్యదర్శి రాజు ఆధ్వర్యంలో సోమవారం గుత్తి పట్టణంలోని పేదవారందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలంటూ సిపిఐ పార్టీ కార్యాలయం నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం అక్కడ సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, సీపీఐ సీనియర్ నాయకుడు సూర్యనారాయణ రెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి పద్మావతి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక సెంటు స్థలం వద్దు రెండు సెంటు స్థలం ముద్దు అని, టిడ్కో హౌసెస్‌కు మౌలిక వసతులు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని, ఇల్లు లేని ప్రతి పేదవాడికి 2 సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని, హౌసింగ్ ఆన్లైన్ లోపాలను సరిచేసి అర్హులకు న్యాయం చేయాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియాకు వ్యక్తిగత అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ సహాయ కార్యదర్శి రమేష్, మండల కార్యదర్శి రాందాస్, పట్టణ సహాయ కార్యదర్శి నజీర్, మహిళా సమైక్య నియోజక వర్గ కార్యదర్శి మమత, మాబి, సిపిఐ నాయకులు భాషా, వెంకట్రాముడు, డ్యానియల్, గుంతకల్ పట్టణ కార్యదర్శి గోపీనాథ్, మండల కార్యదర్శి రాము రాయల్, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్,గుంతకల్ మండల రైతు సంఘం నాయకులు ఉమర్ భాషా అర్జీదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇల్లు లేని నిరుపేదలకు వెంటనే పట్టాలు మంజూరు చేయాలి

–సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగార్జున

– పేదల నుంచి అర్జీల స్వీకరణ

తాడిపత్రిలో అర్జీలు రాయిస్తున్న సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-రాయదుర్గం : గుమ్మగట్ట మండలం కలుగోడు వేంకటంపల్లి రంగచేడు గ్రామాల్లో ఇల్లు లేని నిరుపేదలకు పట్టాలు వెంటనే మంజూరు చేసి రూ.5లక్షలతో నిర్మాణం చేపట్టాలని, పేదలకు గ్రామాలలో 3 సెంట్లు స్థలం కేటాయించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగార్జున డిమాండ్ చేశారు. మండలంలోని గ్రామాల్లో ఇల్లు లేని నిరుపేదలతో అర్జీలు స్వీకరించి ఆయా సచివాలయం కేంద్రంలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో అధికారులకు లబ్ధిదారులతో కలిసి అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ ప్రజలకు సంబందించిన 130 వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు పట్టణాల్లో ఒక సెంటు చొప్పున ఇళ్ల స్థలాలు, పట్టాలు ఇచ్చారని, అందులో చాలా మంది పేదలకు ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు కేటాయించ లేదన్నారు. ఆ స్థలాలు నివాసానికి ఏమాత్రం సరిపోదని వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయులు ప్రభుత్వానికి చెప్పినప్పటికీ ఖాతరు చేయలేదన్నారు. ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు మాత్రమే ప్రకటించారని, ఆ సహాయంతో పునాదులు కూడా పూర్తి చేయలేదని పేదలు చెప్తున్నా వైసీపీ ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్ళిందని, దీంతో ఆ ఇళ్ల స్థలాలు పట్టాలు నిరుపయోగకంగా మారాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ గుమ్మగట్ట మండలం కార్యదర్శి తిప్పే స్వామి, ఏపీ రైతు సంఘం తాలూక అధ్యక్షులు నర్సింహులు, సీపీఐ నాయకులు రామాంజి, ఏఐవైఎఫ్ తాలూక ఉపా అధ్యక్షులు తేజ, కలుగోడు, వెంకటంపల్లి, రంగచేడు పాల్గొన్నారు.

ఇంటి స్థలాల కోసం అర్జీల స్వీకరణ

విశాలాంధ్ర-తాడిపత్రి : పట్టణంలోని నిరుపేదలకు ఇంటి స్థలాల ముంజూరు కోసం సోమవారం రెండవ రోజు పాతకోట, పోరాట కాలనీ తదితర ప్రాంతాల ప్రజల వద్ద నుండి అర్జీల స్వీకరణ కార్యక్రమం చేపట్టినట్లు సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవియాదవ్ పేర్కొన్నారు. సోమవారం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో రాకముందు పట్టణాలలో 2 సెంట్లు స్థలం ఇస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 17వ తేదీన ఇంటి స్థలాలు ఇస్తామని నిర్ణయం తీసుకోవడం మంచి పరిణామమే అన్నారు. ప్రస్తుత పెరిగిన ధరల ప్రకారం పేదవానికి ఇంటి నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శులు శ్రీరాములు, రామాంజి, నాగేంద్ర, నాగార్జున, శ్రీనివాసులు రత్నమయ్య, అబ్రహం, షేక్షవలి పాల్గొన్నారు.

నిరుపేదలకు ప్రభుత్వ స్థలం ఇవ్వాలి

విశాలాంధ్ర-కణేకల్లు : కనేకల్ గ్రామం ఎమ్మార్వో కార్యాలయం ఎదుట సోమవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరుపేదలకు ప్రభుత్వం ఇంటి స్థలం ఇవ్వాలని కోరారు. కనేకల్ సిపిఐ నాయకులు ప్రతి గ్రామం ప్రతి వాడ ప్రతి ఇంటింటికీ వెళ్లి స్థలం లేని వాళ్ళని గుర్తించి వారి ద్వారా అర్జీలను రాయించుకొని ఎమ్మార్వోకు సమర్పించారు. అర్జీలను వేగవంతంగా పరిశీలన చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుండి ఇంటి పట్టాలు ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కనేకల్ మండల కార్యదర్శి ఎం గౌస్ పీర్, కనేకల్ మండల సహాయ కార్యదర్శులు, ముళ్ళ శర్మాస్ వలి, ఎస్ బషీర్ అహ్మద్. కనేకల్ పట్టణ ఇన్చార్జ్ జీఎం భాష. కనేకల్ పట్టణ సహాయ కార్యదర్శి బార్‌కి హనుమేష్. కనేకల్ మైనార్టీ సోదరులు టైలర్ ఇషాక్. ఎస్ఎఫ్ఐ డబ్ల్యు మహిళ కనేకల్ మండల సహాయ కార్యదర్శి ఎం.శర్మాస్ బి.కనేకల్ మండల అధ్యక్షురాలు పి.హసీనా మహిళా కార్యకర్తలు, సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటి స్థలం విషయంలో బాబు హామీ నెరవేర్చాలి

– సిపిఐ జిల్లా సహకార దర్శి సి.మల్లికార్జున

విశాలాంధ్ర-అనంతపురం : త్వరగా పేదలకు ఇంటి పట్టాలు అందజేయాలని సిపిఐ జిల్లా సహకారదర్శి సి.మల్లికార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రాప్తాడు నియోజకవర్గం కార్యవర్గ సమావేశాన్ని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాప్తాడు నియోజకవర్గం సహాయ కార్యదర్శి శ్రీకాంత్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా సహకార దర్శి సి.మల్లికార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు, పట్టణాల్లో ఒక సెంటు చొప్పున ఇళ్ల స్థలాలు పట్టాలు పట్టణాలకు సుదూరంగా నివాసయోగం కానీ ప్రాంతాలలో కేటాయించడం జరిగిందన్నారు. అందులో చాలా మంది పేదలకు ఇప్పటి వరకు ఇళ్ల స్థలాలు చూపలేదన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు హామీ ఇచ్చిన మేరకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు చొప్పున స్థలాలు వెంటనే ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో రేషన్ కార్డులు పెన్షన్లు అర్హులైన వాళ్ళు చాలామంది ఉన్నారని పరిశీలన ప్రక్రియ ప్రారంభించాలని చెప్పారు. కార్యక్రమంలో సిపిఐ రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి రామకృష్ణ, సిపిఐ రూరల్ మండల కార్యదర్శి రమేష్, ఆత్మకూరు మండల కార్యదర్శి రామకృష్ణ, మండల సహాయ కార్యదర్శి నరేష్, ఆత్మకూరు మండల సహాయ కార్యదర్శి శివ, ఏఐవైఎఫ్ రాప్తాడు నియోజకవర్గం ధనుంజయ, ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ నియోజకవర్గ కార్యదర్శి శారద, నియోజకవర్గ కార్యవర్గ నాయకుల దుర్గాప్రసాద్ అజయ్ కుళ్లాయప్ప రాజు, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం యువతకు ఉపాధి కల్పించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

విశాలాంధ్ర-అనంతపురం: కేంద్రం 22 కోట్ల యువతకు ఉపాధి కల్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ అధికారానికి వచ్చి 11సం అవుతున్నప్పటికీ మొదట్లో నరేంద్ర మోడీ యువతకిచ్చిన వాగ్దానం ప్రతి సంవత్సరం రెండు కోట్ల మందికి ఉపాధి కల్పిస్తానని చెప్పడం జరిగిందన్నారు. దీని ప్రకారం చూసుకుంటే 11 సంవత్సరాలకు గాను 22 కోట్ల మంది యువతకు ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు.

నరేంద్ర మోడీ యువతకు ఉపాధి కల్పించినట్లయితే భారతదేశంలో ఉన్న యువత అమెరికాకు వలసల పోయి ఉద్యోగాలు వెతుక్కుంటున్నారన్నారు. ఇటీవల జరిగిన సంఘటనలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అధికారంలోకి రాగానే వివిధ దేశ ప్రజలు ఉద్యోగాలు చేస్తూ చదువుకుంటున్నారు. భారతదేశ నుంచి ఉద్యోగాల కోసం అమెరికాకు వెళ్లిన మన యువతను అమెరికా ప్రభుత్వం వెనక్కి పంపించే విధి విధానాల్లో భాగంగా యువతకు చేతులకు, కాళ్లకు సంకెళ్లు వేసి ఇండియాకు పంపించినప్పుడు నరేంద్ర మోడీ స్పందించకపోవడం సరికాదన్నారు. స్పందించకపోగా మహా కుంభమేళలో పుణ్య స్నానాలు నిర్వహిస్తున్నారంటే యువత పట్ల ఆయనకున్న ప్రేమ ఎటువంటిదో తెలుస్తోందన్నారు. పుల్వామాల్లో ఉగ్రవాదులు 44 మంది జవాన్లను మట్టు పెడుతుంటే ఏమాత్రం స్పందించకుండా రాజస్థాన్లో చిత్ర పరిశ్రమకు సంబంధించి కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. కొలంబియా, మెక్సికో దేశస్తులు అమెరికాలో ఉంటున్న వారి యువతను కాపాడడం కోసం కమిటీలు వేసి వారికి రక్షణ కల్పిస్తూ వాళ్ల దేశానికి పిలిపించుకున్నారన్నారు. మన దేశ యువత పట్ల ఎటువంటి వైఖరి ఉందో తెలుస్తోందని పేర్కొన్నారు.

సీపీఐ కాలనీలో సమస్యలను వెంటనే పరిష్కరించండి

ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చిన సిపిఐ నాయకులు ..

విశాలాంధ్ర-అనంతపురం క్రైం : బుక్కరాయసముద్రం మండల పరిధిలోని సిపిఐ కాలనీలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం సిపిఐ నాయకులు ఎమ్మెల్యే బండారు శ్రావణికి వినతిపత్రం అందజేశారు. మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఆయా కాలనీలలో తాగునీరు, పారిశుద్ధ్యం సమస్యలతో పాటు కాలనీలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సీపీఐ నాయకులు ఎమ్మెల్యేను కోరారు. మండల వ్యాప్తంగా ఇల్లు లేకుండా ఉన్న కుటుంబాలు చాలా ఉన్నాయని, ప్రతి నిరుపేదకు ప్రభుత్వం ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూటమి నాయకులు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బుక్కరాయసముద్రం మండలంలో ఉన్న నిరుపేదలకు ఇల్లు నిర్మించుకునేందుకు మూడు సెంట్లు స్థలం ఇవ్వాలని, అలాగే రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేయాలని డిమాండ్ చేశారు. అమ్మకు వందనం పథకం కింద ప్రతి చదువుకునే పిల్లవాడికి ప్రభుత్వం రూ15 వేలు ఇవ్వాలని ఎమ్మెల్యేను కోరారు. కెవిఎస్ నగర్, గిరిప్రసాద్ నగర్‌లలో నివాసముంటున్న కుటుంబాలకు ఇంటి స్థలం, పట్టాను మంజూరు చేయాలని కోరారు. ఆయా కాలనీల్లో తక్షణమే అంగన్వాడి పాఠశాలను ఏర్పాటు చేయాలన్నారు. కొన్ని కాలనీలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని పరిష్కారానికి ఎమ్మెల్యే చొరవ చూపాలని విన్నవించారు. కార్యక్రమంలో సింగనమల నియో జకవర్గం కార్యదర్శి టి.నారాయణస్వామి ,మండల కార్యదర్శి కే.మద్రిస్వామి, సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు, తిరుపతి, నియోజకవర్గ రైతు సంఘం నాయకులు బండి రామకృష్ణ, హరికృష్ణ, కర్ణ, నాగేంద్ర, మునీరు, సుబహాన్, ఈశ్వర్, రాము, వెంకట్ రాముడు, సద్దాం, ఆనంద్, బండల రామంజి, చాంద్, నాగార్జున, రాజు, భాస్కర్ పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం వచ్చాకే రోడ్ల నిర్మాణాలు

- ఆరు నెలల్లో 4 పంచాయతీల్లో రూ.6 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు
- అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: ఐదేళ్ల వైసిపి పాలనలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా, రోడ్డు వేయాలన్న ఆలోచన చేయలేదని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. సోమవారం రుద్రంపేట పంచాయతీ లోని విశ్వశాంతి నగర్‌లో సీసీ రోడ్డుకు ఆయన భూమి పూజ చేశారు. 20 లక్షల జడ్పీ నిధులతో అధికారులు, స్థానిక నాయకులతో కలిసి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అనంతరం కాలనీ వాసులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన 6నెలల్లో 4పంచాయతీల్లో రూ. 6కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. రుద్రంపేట-తగరకుంట మార్గంలో గత ఐదేళ్లలో అనేక రోడ్డు ప్రమాదాలు జరిగాయన్నారు. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే 6నెలల్లోనే ఈ రోడ్డు నిర్మాణం పూర్తి చేశామన్నారు. ప్రస్తుత రోడ్డు నిర్మాణం పనులు నాణ్యతగా ఉండాలని కాంట్రాక్టర్లను, అధికారులను ఆదేశించారు. స్ట్రీట్ లైట్లు, డ్రైనేజీలు, చెట్ల పెంపకం వంటివి కూడా చేయాలన్నారు. రుద్రంపేట పంచాయతీని ప్రగతివైపు నడిపిస్తామని అన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి గడ్డం సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో దివాకర్, టిడిపి నాయకులు భక్తవత్సలం నాయుడు, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, బోయపాటి బాలప్ప, రుద్రంపేట పంచాయతీ టిడిపి అధ్యక్షుడు ఎస్ఎం భాష, మారుతి కుమార్ నాయుడు, నాగభూషణం, జయరాం నాయక్, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి.ఎల్.ఎన్ మూర్తి, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి కోసం ఖాళీ బిందెలతో మహిళల నిరసన

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : తాగునీటి కోసం మహిళలు నిరసనబాట పట్టారు. సోమవారం మండల కేంద్రంలోని కళాశాయి గుట్ట కాలనికి చెందిన మహిళలు బిందెడు నీటి కోసం ఎంపీడీవో కార్యాలయానికి చేరుకుని బైఠాయించారు. ఏడాదికాలంగా తమ కాలనీలో తీవ్ర తాగునీటిఎద్దడి నెలకొన్నా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని మహిళల ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో విద్యుత్ పోల్స్ ఉన్న విద్యుత్ దీపాలు అమర్చలేదని పంచాయతీ సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. చీకటిపడితే సమీపం లోని కొండ నుండి ఎలుగుబంట్లు, చిరుతలు కిందకి దిగి వస్తున్నాయని కాలనీలో మహిళలు, వృద్ధులు, పిల్లలు భయాందోళనకు గురవుతున్నామని వెల్లడించారు. అనంతరం ఎంపీడీవో లక్ష్మి శంకర్‌కు వినతిపత్రం అందించారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని విద్యుత్ దీపాలు అమర్చాలని కాలనీవాసులు కోరారు.

శింగనమల నియోజకవర్గ కేంద్రాన్ని గుర్తించ లేని హైవే అధికారులు

అఖిలపక్ష పార్టీల ఆందోళన

విశాలాంధ్ర-శింగనమల: శింగనమలను నేషనల్ హైవే 544డి అధికారులు గుర్తించకపోవడంతో శింగనమల నుండి హైవే లోకి తాడిపత్రి, అనంతపురం నగరాలకు ఎటు వెళ్ళాలో ఎటు రావాలో అర్థం కాని పరిస్థితులు నెలకొన్నాయని ప్రజలకు సరైనరోడ్డు వసతులు కల్పించాలని అఖిలపక్ష పార్టీలు సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు చిన్నప్ప యాదవ్, టీడీపీ జిల్లా నాయకులుసి, వెంకటేశు, జై భీమ్ రామాంజనేయులు, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు కదిరెప్ప ల ఆధ్వర్యంలో శింగనమల తాసిల్దార్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు, అనంతరం తాసిల్దార్ కు గులాబీ పూలనందించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ' నియోజకవర్గ కేంద్రమైన శింగనమలను హైవే అధికారులు చిన్న చూపు చూడడం సమంజసం కాదని, శింగనమల మండల ప్రజలు హైవేపైకి ఎటు వెళ్ళాలో అర్థం కాని పరిస్థితులు అలముకున్నాయని, భవిష్యత్తులో ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయని తక్షణమే హైవే అధికారులు చొరవ తీసుకొని హైవే మీదకు వెళ్లే విధంగా మెరుగైన వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు, సిక్స్ వే రహదారి వల్ల శింగనమల మరవకొమ్మ పాడైపోయిందని, మరువ కొమ్మ నుండి కిలోమీటర్ దూరం నడుచుకుంటూ వెళ్లి హైవేలో బస్సుల కోసం పడిగాపులు కాయాల్సిన పరిస్థితి దాపురించిందని మండిపడ్డారు, కొండను తవ్వి సిక్స్ వే నిర్మించినందున మరవకొమ్మకు బస్సులు రాకుండా హైవే లోనే వెళుతున్నాయని, ఆర్టీసీ అధికారులకు ఎన్నిసార్లు విన్నపాలు చేసినా ఫలితం లేదన్నారు. తక్షణమే తాడిపత్రి అనంతపురం పట్టణాలకు వెళ్ళు బస్సులను మరవ కొమ్మన తిప్పాలని లేనిపక్షంలో భవిష్యత్తులో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, సి.పి.ఐ ఏపీ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి మధు యాదవ్, చేనేతకార్మిక సంఘము మండలకార్యదర్శి చేనేతమధు,వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మునిస్వామి, ఓబుళపతి, ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి,ముంతా సురేష్, సీపీఐ నాయకులు, నారప్ప, రామసుబ్బారెడ్డి, బయన్న, రామాంజనేయులు, రూప్లానాయక్, జయరాం నాయక్, చికెన్ భాష, ఎమ్మార్పీఎస్ యూత్ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌పై 14 నుంచి దేశవ్యాప్త సదస్సులు

విశాలాంధ్ర-అనంతపురం : కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ విధి విధానాలను నిరసిస్తూ ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు సదస్సులు సమావేశాలు నిర్వహిస్తున్నట్లు వామపక్ష నాయకులు పిలుపునిచ్చారు. సిపిఐ ప్రధాన కార్యాలయంలో సోమవారం వామపక్ష నాయకులు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి సిజాఫర్, సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ. నల్లప్ప, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు నాగరాజు పాల్గొన్నారు.జిల్లా కార్యదర్శి సి.జాఫర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం గొప్పల బడ్జెట్ అని పేర్కొన్నారు. 12 లక్షల ఆదాయం ఉన్న వారికి టాక్స్ వెసులుబాటు ఇస్తున్నామంటూ చెప్పడం కేంద్రానికి ఒక ఓటు బ్యాంకుగా పనికొచ్చిందన్నారు. ఈనెల 14 నుంచి వారం రోజులపాటు దేశవ్యాప్తంగా విశ్వ విద్యాలయాలు, కళాశాలలో, గ్రామీణ, పట్టణా లలో బడ్జెట్ వ్యతిరేక విధానాలపై నిర్వహిస్తున్న సదస్సులో వ్యవసాయ, కార్మిక, పారిశ్రామిక, వ్యాపారులు, ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి నల్లప్ప మాట్లాడుతూ... పేదలను నిర్మూలించే బడ్జెట్ అని అనేక గణంకాలు తెలియజేస్తున్నాయి అన్నారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే విధంగా బడ్జెట్లో కనబడుతోంది అన్నారు. వలసల నివారణకు బడ్జెట్లో పెంచాల్సింది పోయి తగ్గించే ప్రయత్నం చేశారన్నారు. సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు నాగరాజు మాట్లాడుతూ... కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆదాని అంబానీ అగర్వాల్‌కు ఉపయోగపడుతుందే తప్ప పేద రైతాంగానికి ఉప యోగం లేదన్నారు. రైతుల చేసిన అప్పులు ఎత్తివేయక పోవడానికి చూస్తుంటే కేవలం కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని తెలుస్తోందన్నారు. బడ్జెట్ వ్యతిరేక విధానాల సదస్సుకు సిపిఎంఎల్ డెమోక్రసీ పార్టీ మద్దతు తెలుపుతోందన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి. మల్లికార్జున, కార్యవర్గ సభ్యులు లింగమయ్య, కేశవరెడ్డి, నగర కార్యదర్శి శ్రీరాములు, నగర సహాయ కార్యదర్శి అలిపిర, సిపిఎం నాయకులు బాల రంగయ్య, వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

గుంటూరులో జరగనున్న ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ధర్నా జయప్రదం చేద్దాం

సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

ధర్నా కర పత్రాలను విడుదల చేస్తున్న వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-కదిరి : గుంటూరులో జరగనున్న ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ధర్నాను జయప్రదం చేద్దామని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.వేమయ్య యాదవ్, వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి కదిరిప్ప పిలుపు నిచ్చారు. సోమవారం పట్టణంలోని సీపీఐ పార్టీ కార్యాలయం లో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం ద్వారా గ్రామీణ పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తూ పేదల అభ్యున్నతికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో వ్యవసాయ కార్మిక సంఘం బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ఈమేరకు కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కార్మికులంద రినీ సమీకరించి సంఘ సభ్యత్వాలు చేర్పించాలని తెలిపారు. ఈనెల 24వ తేదీన తాడేపల్లి పంచాయతీ రాజ్ గ్రామీణ శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వ్యవసాయ కార్మికులు, ఉపాధి కూలీలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని అన్ని గ్రామాలలో పనులు మొదలు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని మేట్లకి ఇవ్వాల్సిన ఐదు రూపాయల పారితోషికం ఇవ్వాలని, మెటీరియల్ కాంపోనెంట్ పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే భరించి నిధులు పక్కదారి పట్టకుండా చూడాలని, కూలీలకే వారికే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీలో కాంట్రాక్టర్లను, యంత్రాలను నిషేధించాలని, పని ప్రదేశంలో ప్రమాదాలలో మరణిస్తే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని వడదెబ్బ, గాయాలపాలైతే మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలన్నారు. ఏడాదిలో ప్రతి కూలీకి రూ.12 వేలు అందించాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి రమణ, ఆదెప్ప,సీపీ ఐ నాయకులు పవన్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కవిత, కొండయ్య, శ్రీనివాసులు లక్ష్మి దేవి, తిప్పన్న, శేఖర్ పాల్గొన్నారు.

సామాజిక సేవకుడు గడ్డం రాజగోపాల్ యాదవ్‌కు నివాళి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండలంలోని మద్దన్న

గారిపల్లికి చెందిన ప్రముఖ సామాజికవేత్త, మానవతావాది గడ్డం రాజగోపాల్ యాదవ్ అకాల మరణం పట్ల రాజకీయ, సామాజిక వర్గాల్లో తీవ్ర సంతాపం వ్యక్తమవుతోంది. ఆయన భౌతిక దేహానికి పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, పుట్టపర్తి టీడీపీ నేత సోమకోటి ఆదినారాయణ, కొట్టల శ్రీరాములు, ఆర్డిటి చిన్నగాని నరసింహులు యాదవ్, జైపాల్ యాదవ్ తదితరులు పాల్గొని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గడ్డం రాజగోపాల్ యాదవ్ అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని పేదలకు సహాయం అందించడంలో కీలక పాత్ర పోషించారని, గ్రామ అభివృద్ధి, నిరుపేదల సంక్షేమం కోసం పాటుపడిన ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు.బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. గడ్డం రాజ గోపాల్ యాదవ్ ఆకస్మిక మరణం తీరని లోటుని భావోద్వేగానికి గురయ్యారు.

నిధుల గోల్‌మాల్‌పై సమగ్ర విచారణ చేయాలి

విశాలాంధ్ర-చిలమత్తూరు: అక్రమంగా లేపాక్షి నాలెడ్జి భూముల్లో మట్టి తరలించిన వారిపై చర్యలు తీసుకోవాలని, చిలమత్తూరు పంచాయతీలో నిధులు గోల్ మాల్‌పై సమగ్ర విచారణ చేయాలి పుట్టపర్తిలోని జిల్లా కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో వైసీపీ మండల కన్వీనర్ రామకృష్ణా రెడ్డి, యువ నాయకుడు నరేంద్రలు సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్పుడూ లేని విధంగా ఇష్టారాజ్యంగా టీడీపీ నేతలు మట్టిని దోచేస్తూ లే అవుట్లకు, రహదారులకు వేస్తున్నారని, అనుమతులు లేకుండా చేస్తోన్న మట్టి దోపిడీపై చర్యలు తీసుకోవాలని కోరారు.

చిలమత్తూరు పంచాయతీలో నిధుల గోల్‌మాల్‌పై విచారణ వేగవంతం చేయాలని, చిలమత్తూరు పంచాయతీలో నిధులను చేయని పనులకు లక్షలాది రూపాయలు బిల్లులు పెట్టుకున్నారని, ఈ విషయం పలు పత్రికల్లో కూడా కథనాలు వెలుపడ్డాయని నామమాత్రపు విచారణ చేసి చేతులు దులుపుకున్నారని వెంటనే నిధుల గోల్‌మాల్‌పై సమగ్ర విచారణ జరిపి చర్యలు చేపట్టాలని కోరారు.

వైసిపి నుంచి బీజేపీలోకి పలువురు చేరిక

- ధర్మవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తాం
- బీజేపీ జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని 30 వార్డుకు చెందిన వైసిపి నేత కుంచపు నారప్ప తన అనుచరులతో కలిసి సోమవారం బిజెపిలో చేరారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాలయం ఇంచార్జ్ హరీష్ బాబు ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ స్వామి నారప్పకు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు అనంతరం జిఎం శేఖర్ స్వామి సమావేశంలో మాట్లాడుతూ ధర్మవరం ప్రజలకు ఏ సమస్య వచ్చినా అండగా నిలబడే పార్టీ మతాలకు అతీతంగా కులాలకు అతీతంగా ప్రజలకు సేవ చేస్తున్నటువంటి పార్టీ ఏదైనా ఉంది అంటే అది కేవలం బీజేపీ అన్నారు. మధ్యప్రదేశ్ హర్యానా తర్వాత 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ గెలవడం జరిగింది అని తెలిపారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఒక స్వచ్ఛమైన పార్టీ అవినీతి లేని పార్టీ అని మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసి 10 సంవత్సరాలుగా ఢిల్లీలో పార్టీ రాజ్యమేలారు అని తెలిపారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఒకవైపు ఇంటర్నల్ గా కాంగ్రెస్ పార్టీతో అంట కాగుతూ బయటికి మాత్రం మేము ఒక్కడినే స్వచ్ఛమైన పాలన అందిస్తామని చెప్పి ఎన్నికల ముందు నరేంద్ర మోడీ కె ఛాలెంజ్ చేశారు అని తెలిపారు. అయితే మరసటి రోజు నరేంద్ర మోడీ సమావేశంలో మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఢిల్లీలో ఏర్పాటు కాబోతుందని అని తెలపడం జరిగిందన్నారు.ఢిల్లీలో అనేక స్థానాల్లో దాదాపు 12 స్థానాల్లో మైనార్టీస్ ఎక్కువగా ఉన్నటువంటి స్థానాల్లో ఈరోజు బీజేపీ గెలవగలిగిందని ఆనందం వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలో కూడా డబల్ ఇంజన్ సర్కార్ అలయన్స్‌లో కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తున్నదని, గత ప్రభుత్వం ఐదేళ్లలో పోలవరానికి ఇచ్చిన నిధులన్నీ కావచ్చు లేక హాస్పిటల్‌కు కావచ్చు లేక మెడికల్ కాలేజ్ కావచ్చు ఇచ్చిన వేల కోట్లు వైసీపీ నాయకుల జేబుల్లోకి వెళ్ళాయని అన్నారు. ధర్మవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది, ధర్మవరం పట్టణ అధ్యక్షులు జింక చంద్ర, సాకే ఓబులేసు ,డోల రాజారెడ్డి, రూరల్ అధ్యక్షులు గోట్లురు చంద్ర,తాడిమర్రి మండల అధ్యక్షుడు దేవర రాము, బత్తలపల్లి అధ్యక్షుడు ఆకులేటి భాస్కర, బీజేపీ నాయకురాలు లీలావతి, జింక రామాంజనే యులు, బోయ పెద్దలింగమయ్య బ్రదర్స్, బిజెపి నాయకులు కృష్ణాపురం జమీర్ అహ్మద్, అంగజల రాజు, బిజెపి మహిళా నాయకురాలు, బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇంటి స్థలమివ్వాలి

- ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల చొప్పున మంజూరు చేయాలి...
- సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి ముసుగు మధు

విశాలాంధ్ర, తాడిమర్రి : ప్రభుత్వం తక్షణమే పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ఇవ్వాలన్న ప్రధాన డిమాండ్‌తో గ్రామీణ ప్రాంతాల ప్రజలతో సీపీఐ నాయకులు అర్జీలు రాయించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, తాడిమర్రి మండలం వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీనారాయణ. దాసు. చౌడప్ప. బత్తలపల్లి వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు సన్న పెద్దన్న నాగభూషణం తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యద్శి మధు మాట్లాడుతూ.. గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఇచ్చిన ఒకటిన్నర సెంట్లకు గాను మూడు సెంట్లుగా, పట్టణాల్లో 1 సెంటు 2 సెంట్లుగా చొప్పున ఇళ్లస్థలాల పట్టాలు ఇవ్వా లన్నారు. పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకుని ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలకు పెంచాలన్నారు. 10 సంవత్సరాల కాలం పాటు నివాసముం టున్న ఇండ్లకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దరఖాస్తులు పూర్తి చేసి కలెక్టరేట్ కార్యాలయంలో ఇవ్వనున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అదానీతో చేసుకున్న చీకటి ఒప్పందాలన్నీ రద్దుచేయాలని, పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీల భారాలను ప్రభుత్వమే భరించాలన్నారు.

గత జగన్మోహన్రెడ్డి ప్రభుత్వ హయాంలో అదానీ కంపెనీ లతో రాష్ట్రంలో జరిగిన విద్యుత్ ఒప్పందాల్లో పెద్దఎత్తున అవినీతి జరిగిందనేది సిపిఐ ముందు నుండీ ఆరోపించిం దన్నారు. ఏపీ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ వారు మోపిన 2022-23 ఆర్థిక సంవత్సరానికి చెందిన విద్యుత్ సర్దుబాటు చార్జీలు రూ.6072 కోట్ల విద్యుత్ భారం 2024 డిసెంబర్ నెల నుండి వినియోగదారులు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిం దన్నారు. తెలుగుదేశం పార్టీ గతంలో ప్రతిపక్షంలో ఉండగా వామపక్షాలతో పాటు స్మార్ట్ మీటర్లను తీవ్రంగా వ్యతిరేకిం చింది. కాని అధికారం చేపట్టాక మళ్లీ స్మార్ట్‌మీటర్లు బిగించడానికి ప్రయత్నిస్తూ మరో రూ.7 వేల కోట్ల భారాన్ని ప్రజలపై మోపేందుకు సిద్ధమయ్యారు అన్నారు. గత ఎన్నికల సందర్భంగా చంద్రబాబు నాయుడు తాము అధికారంలోకొస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ చార్జీలను పెంచబోమని, వీలైతే తగ్గించేందుకు ప్రయత్నిస్తామని' చెప్పారు. ఇప్పుడు దాదాపు రూ.15484 కోట్ల విద్యుత్ భారం రాష్ట్ర ప్రజలపై మోపేందుకు సిద్ధమవ్వడం విచారకరమన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అదానీతో జగన్ సర్కార్ చేసుకున్న ఒప్పందాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరారు.

పార్లమెంటులో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అంబేద్కరును కించపరుస్తూ మాట్లాడం దారుణం అన్నారు. ఆయన తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ముత్యాలమ్మ గుడి హుండీ దొంగతనం కేసులో ముగ్గురు నిందితులు అరెస్ట్

- బైకు, మూడు సెల్ ఫోన్లు, రూ,1,70,712 నగదు స్వాధీనం

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 3వ తేదీ రాత్రి రామగిరి మండలం, ననసకోట గ్రామంలోని ముత్యాలమ్మ ఆలయంలో గుర్తుతెలియని వ్యక్తులు హుండీలోని డబ్బులను చోరీ చేశారు. ఈ ఘటనలో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి నుండి ఒక మోటార్ సైకిల్, మూడు సెల్‌ఫోన్లు రూ.1,70,712ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ధర్మవరం డీఎస్పీ హేమంత్ కుమార్ వెల్లడించారు. ఈ మేరకు సోమవారం సిఐ శ్రీధర్ తో కలిసి డీఎస్పీ కేసు వివరాలను మీడియాకు తెలిపారు. ఈనెల 4వ తేదీ ఆలయ ఈవో ద్వారా ఫిర్యాదు అందుకున్నారు. ధర్మవరం డీఎస్పీ పర్యవేక్షణలో రామగిరి సీఐ నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు. ఫింగర్‌ప్రింటింగ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సహాయంతో కేసును పరిశీలించారు. సీసీటీవీ ఫుటేజ్ సేకరించి, సాంకేతిక ఆధారాలను విశ్లేషించారు. కేసుపై ప్రత్యేక దర్యాప్తు చేపట్టి న పోలీసులు కర్ణాటక సరిహద్దు వద్ద ఎం.సి. పల్లి క్రాస్ వద్ద ముగ్గురు దొంగలను అరెస్టు చేయడంతో పాటు వారు దొంగలించిన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఇందులో వివిధ నాణేలు మొత్తం రూ.1,70,217తో పాటు వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. ఇందులో ఒక నాగభరణం మూడు స్వామివారి తొడుగులు (దాదాపు రూ.30 వేలు),అరుదైన క్వార్టర్ దాలర్ నాణెం, ఒక కువైట్ నాణెం, అన్నా నాణెం, ఒక 2 అన్నా నాణెం, ఒక చిన్న బంగారు ముక్కుపుడక స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.రామగిరి పోలీస్ బృందం వేగంగా, సమర్థంగా వ్యవహరించడం వల్ల కేసు విజయవం తంగా ఛేదించబడిందని తెలిపారు. నిందితులను న్యాయ స్థానానికి హాజరుపరిచి, రిమాండ్‌కు తరలించగా, తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని చెప్పారు. ఈ చోరీ కేసును చాకచక్యంగా టెక్నాలజీ సాంకేతికపరంగా నిందితుల ఆచూకీ కనుగొని, అరెస్టు చేయడంలో కీలకంగా వ్యవహరించిన రామగిరి సీఐ శ్రీధర్, ఎస్సై సుధాకర్ యాదవ్, సిబ్బంది సుబ్రహ్మణ్యం, బాలకృష్ణ, సాగర్ బాబు, హర్షవర్ధన్ రాజు ,దామోదర్, వెంకటేష్, రాజప్ప, శేఖర్, వేణుగోపాల్ రెడ్డి లను ఎస్పీ అభినందిస్తూ రివార్డులు ప్రకటించారు.

హిందువులందరూ ఐక్యంతో మెలిగినప్పుడే విజయాలు

మైసూర్ దత్తపీఠ, ఉత్తరాధిపతి దత్త విజయానంద తీర్థ స్వామీజీ



విశాలాంధ్ర-ధర్మవరం : రాష్ట్రంలో ఉన్న హిందువులందరూ కూడా ఐక్యమత్యంతో మెలిగినప్పుడే విజయాలు చేకూరుతాయని మైసూర్ దత్తపీఠ, ఉత్తర పీఠాధిపతి శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీజీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణములోని కొత్తపేటలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయములో నిర్వహిస్తున్న అష్టాదశ వార్షిక బ్రహ్మోత్సవాలకు వారు ముఖ్య అతిథులుగా విచ్చేసి, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి, దత్త స్వామి, పద్మావతి విగ్రహాలకు పూజలు ప్రత్యేకంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ 18 సంవత్సరాల క్రితం ఈ గుడిలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామిను ప్రతిష్ఠించడం జరిగిందని తెలిపారు. నిత్య, వారోత్సవ, మాసోత్సావా, పక్షి వస్త్రావా, వార్షికోత్సవం, బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్న ఈ ఆలయ కమిటీ వారికి ప్రత్యేక అభినందన అందజేశారూ. వైకుంఠ ఏకాదశి కార్యక్రమం వేలాదిమంది భక్తాదులు దర్శనం చేసుకోవడం, గోశాల ఉండడం, సామాజిక, ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలు నిత్యం జరగడం శుభదాయకమని తెలిపారు. హిందూ దేవాలయాలపై దాడులు జరగడం బాధాకరమని, ప్రతి హిందువు ఇటువంటి దాడులు భవిష్యత్తులో జరగకుండా జాగ్రత్తలు తీసుకోవలసిన బాధ్యత అందరిమీద వద్దని తెలిపారు. దైవానుగ్రహం లేనిదే మానవ ప్రయత్నం లేదు అని తెలిపా. హిందువులందరూ కూడా ఆలయాలకు రక్షణగా ఉంటూ సేవలను అందించాలని తెలిపారు. ప్రతి హిందువు ప్రశ్నించే ప్రభావం ఉన్నప్పుడే హిందూ దేవాలయాలు రక్షణ బాటలో నడుస్తాయని తెలిపారు. ఇక పాత, జీర్ణోద్ధరణ ఆలయాలు, పురాతన ఆలయాలు కాపాడుకోవాలని వారు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో కొన్ని పుణ్యక్షేత్రాలను అన్య మతస్తులు ఉద్యోగులుగా ఉండడం సబబు కాదని, భక్తి ఉన్నవారే అక్కడ ఉద్యోగం చేస్తూ సేవలు అందించినప్పుడే సార్థకం అవుతుందని తెలిపారు. ఆలయాలు బాగుండాలంటే ధర్మం తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. తదుపరి అర్చకులను, కమిటీ వారిని స్వామి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ యూత్ కమిటీ మేటికల బాల, శంకరప్ప స్వామి, సాగ శ్రీనివాసులు, ఆలయ కమిటీ మెటీకల కులాయప్ప, దత్త శివ, శంకర సంజీవులు, బిల్లే నాగప్ప, గుద్దిటి రామాంజనేయులు, సాగా సురేష్, అర్చకులు పాల్గొన్నారు.

విద్యుత్ కోతలపై రైతులు ఆందోళన

విశాలాంధ్ర - అగళి : బోర్ బావుల కింద ఖరీఫ్‌లో సాగు చేసిన పంటల వ్యవ సాయ బోర్లకు రోజుకి ఐదారు గంటలకు కూడా విద్యుత్ సరఫరా ఇవ్వ డం లేదని మాజీ ఎంపీపీ రామకృష్ణ సర్పంచ్ రామకృష్ణప్ప రైతులు నరసింహ దేవరాజు హనుమంతరాయ, శ్రీనివాసులు, శివన్న, సురేష్ రాజు, పాండు లింగప్ప, రాంజీ నాయక్, రేఖ నాయక్, అలీ ఖాన్ మహేష్ తదితర రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆగలి మండలం పి.బ్యాడిగెరా విద్యుత్తు సబ్‌స్టేషన్ ఎదుట సోమవారం ధర్నా చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా రోజూ వ్యవసాయపు బోర్లకు 9 గంటలు విద్యుత్ సరఫరా చేస్తుంటే పి. బ్యాడిగెరా సబ్ స్టేషన్‌లో మాత్రం ఆరు గంటలు మాత్రమే లో వోల్టేజ్‌తో సరఫరా చేస్తున్నార న్నారని, దీంతో మోటర్లు కాలిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నా మన్నారు విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఇతర ప్రాంతాలకు విద్యుత్తు సరఫరా చేయకుండా అడ్డుతగిలారు. ఇరిగేపల్లికి విద్యుత్ సరఫరా నిలిపి వేసేంత వరకు కదిలేది లేదని బిస్మించుకుని కూర్చున్నారు ఏడి రాజు ఇరిగేపల్లి కెవిద్యుత్ సరఫరా కట్ చేస్తామని హామీ ఇచ్చారు.

నులి పురుగుల నిర్మూలనే లక్ష్యం

విశాలాంధ్ర- పుట్టపర్తి: జాతీయ నులిపురుగుల నిర్మూలన లో భాగంగా ఎనుముల పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో విధ్యార్ధి, విధ్యార్థినులకు సోమవారం అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ మాత్రలతో పిల్లలు రక్త హీనత, పోషకాహార లోపం, శారీరక మానసిక ఎదుగుదల లోపాలు నివారించవచ్చునని, నీరసం మరియు ఆందోళన, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం మొదలగు వాటి బారిన పడరన్నారు. గోళ్ళను శుభ్రముగా ఉంచుకోవాలన్నారు. 1 నుండి 19 సంవత్సరముల వయస్సుగల పిల్లలందరికీ అంగనవాడి కేంద్రాలు, అన్ని పాఠశాలలు, అన్నికళాశాలలో, పాటశాలకు వెళ్లకుండా ఉండేవారికి 10వ తేదీన మాత్రలు ఇస్తారని, పాఠశాలకు ఈ రోజు రాని వారికి 17వ తేదీ మాత్రలు ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా ఎన్ సి డి మరియు ఆర్ బి ఎస్ కె ప్రోగ్రాం అధికారి డాక్టర్ నివేదిత, వైద్యాధికారులు జ్యోత్స్న, మునీచంద్రిక, సౌమ్య, సామాజిక ఆరోగ్య అధికారి నగేష్ పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా సకల రాజా ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం పట్టణానికి చెందిన సకల రాజాను ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎంపిక చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీకాకుళంలో (ఈనెల 7,8,9 తేదీలలో) జరిగిన ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభల కార్యక్రమంలో పలు కమిటీలను ఎంపిక చేశారని, అందులో భాగంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా తనను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మహాసభల్లో రాష్ట్రంలోని 26 జిల్లాలకు సంబంధించిన అధ్యక్ష కార్యదర్శులు జిల్లా నాయకులు పాల్గొన్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఏఐవైఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపిన నేత్రదాత..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని రామ్ నగర్‌కు చెందిన కీర్తిశేషులు పూజారి రామాంజనేయులు (64) గుండెపోటుతో మృతి చెందారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు విశ్వదీప సేవా సంఘంకు సమాచారం అందించగా, విశ్వ దీప సేవా సంఘం వారు కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించారు. కుటుంబ సభ్యుల సహకారంతో జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డిప్యూటీ కులాయప్ప కంటి రెడ్రా వైల్ సెంటర్ టెక్నీషియన్ రాఘవేంద్ర రఘువీర్ నేత్రాలను సేకరించారు. నేత్రదానానికి సహకరించిన కుమారుడు పూజారి జగదీష్, కోడలు నటరా శ్రీ ,కుమార్తెలు పామిశెట్టి శారద, బీరే రాణి, అల్లుళ్ళు ప్రసాద్ , చంద్రమౌళిలకు విశ్వదీప సేవా సంఘం వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వ్యవస్థాపకులు కోళ్ల మొరం చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షులు గాజుల సురేష్, కార్యదర్శి శేఖర్ రెడ్డి తోపాటు సుబ్రహ్మణ్యం, కేశవరెడ్డి, రఘు తదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణకు చర్యలు తీసుకోండి

సిపిఐ తాలూకా కార్యదర్శి పవిత్ర

విశాలాంధ్ర-గుడిబండ : మడకశిర నియోజకవర్గ కేంద్రంలో సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నియోజకవర్గ కేంద్రంలో మహిళలు పడుతున్న ఇబ్బందులను సిపిఐ తాలూకా కార్యదర్శి ఆర్‌జి పవిత్ర కలెక్టర్ చేతన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రానికి నిత్యం వివిధ పనుల నిమిత్తం వచ్చే మహిళలకు రక్షణ కల్పించాలని గుడిబండ, అమరాపురం, అగలి,రొల్ల మండలాల నుంచి వచ్చే మహిళలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సత్వరమే మహిళలకు ప్రత్యేకంగా పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని, మడకశిం ప్రధాన కూడళ్లలో సౌచాలయాలు ఏర్పాటు చేసి మహిళల మానప్రాణాలకు భంగం వాటిల్లకుండా చూడాలని బస్ షెల్టర్లు ఏర్పాటు చేయాలని కోరుతూ కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.

బీజేపీ బలోపేతమే లక్ష్యంగా కమిటీల ఏర్పాటు

విశాలాంధ్ర, తాడిమర్రి : మండలంలో బీజేపీని బలోపేతం చేసి వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మండల కమిటీలను ఏర్పాటు చేస్తునా&శ్రీఎశ్రీతీ నియోజకవర్గ కన్వీనర్ గంగులకుంట గోపాల్ రెడ్డి మండల కన్వీనర్ దేవర రామ్మోహన్ బీజేవైఎం అధ్యక్షులు కొంక నాగార్జున ధీమా వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని మీడియా పాయింట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కమిటీ ఏర్పాటు కోసం నాయకులు కార్యకర్తల నుండి అభిప్రాయాలు సేకరించి ఆశవహుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ బలోపేతం కోసం కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి సమాన గౌరవ మర్యాదలు దక్కుతాయని పైరవీలు చేయాల్సిన అవసరం ఉండదని అన్నారు. పార్టీలో నాయకులు కార్యకర్తలు అందరూ సమానమేనని బేదాభిప్రాయాలను పక్కనపెట్టి పార్టీ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. నూతనంగా ఎంపికైన మండల కన్వీనర్ దేవరరామ్మోహన్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ ఎస్పీ పోతలయ్య అనుగుత్తి రమణ సి రామాంజనేయులు భాస్కర్ కునుకుంట్ల శ్రీనివాసులు పెద్దకోట్ల పార్థసారథి ఆర్వేటి ఆనంద్ రవీంద్రారెడ్డి పెద్దకోట్ల రమణ వీర రాఘవ నాయన పల్లి శిక్షావలి భీమ రాయినిపేట రాజు మరిమేకలపల్లి నారాయణస్వామి బీసీ నారాయణస్వామి నాగ భూషణ ఆదినారాయణ దళిత మోర్చా నాయకులు శ్రీరాములు గంగాధర పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాల్లో మడకశిర ఎమ్మెల్యే

విశాలాంధ్ర-అమరాపురం: మండలంలోని హేమావతి గ్రామంలో సోమవారం మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట, ఓ రైతు నిర్మించిన గోకుల షెడ్డును, ప్రతి ఇంటికి కొళాయి కార్యక్రమంలో భాగంగా తాగునీటి కొళాయిని ప్రారంభించారు. స్థానికంగా ఉన్న కెంకెర రోడ్డులో శ్రీ వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా తమను ఎస్టీలుగా గుర్తించాలని వాల్మీక నాయకులు శ్రీనివాసు ఇచ్చిన వినతిపత్రాన్ని స్వీకరించారు. స్థానికంగా 15 లక్షలతో నిర్మితమైన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. శివరాత్రి పర్వదినాన జరిగే ఎంజేరుసిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల గురించి ఆలయ కమిటీ సభ్యులతో చర్చించారు.. బ్రహ్మోత్సవాలలో ఎలాంటి అవకతవకలు లేకుండా భక్తులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. సిద్దేశ్వర స్వామి సన్నిధిలో ఉన్న చోళ రాజుల కాలం నాటి కళ్యాణి బావిని శుభ్రపరచాలని కమిటీ సభ్యులకు ఆదేశించారు. నెల రోజుల క్రితమే శుభ్రపరచాలని ఆదేశించిన స్థానిక నాయకులు కాంట్రాక్ట్ కోసం పోటీపడి పనులు చేయలేదని ఇలాంటి దేవకార్యాల పనులు చేయకపోతే మరి ఏ ఇతర పనులకు గాని నా వద్దకు రాకూడదని స్థానిక నాయకులకు హెచ్చరించారు.హేమావతి పంచాయతీని దత్తత తీసుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మాజీ సర్పంచ్ కుమార్ స్వామి, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ జగన్నాథ్, గురుమార్, రామచంద్రప్ప, మండల తెదేపా కన్వీనర్ గణేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర-నంబులపూలకుంట : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు సోమవారం అల్బెండజోల్ మాత్రలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఆనంద్ వర్ధన్ పంపిణీ చేశారు. మండలం లోని 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల 4425 మంది బాల,బాలికలకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశామని, ఆకలి మందగించటం, రక్తహీనత, పోషకాహార లోపం,నీరసంగా ఉండటం, వికారం, వాంతులు, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉన్నవారికి ఈ మాత్రలు దివ్య ఔషధంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి అంజినప్ప, ఈవోఆర్డీ మాధవరెడ్డి,ఎస్ ఓ రిహానా, సచివాలయ ఏఎన్ఎం శంకరమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పెనుకొండలో అన్నాక్యాంటీన్‌కు 600 రోజులు

విశాలాంధ్ర-పెనుకొండ: ఎన్టీఆర్ సర్కిల్ వద్ద పేదలకు 600వ రోజు అన్నా క్యాంటీన్ ద్వారా భోజనం ఏర్పాటుచేసిన సేవాతత్పరురాలు బీసి సంక్షేమ శాఖా మంత్రి సవితమ్మని టిడిపి నాయకులు పేర్కొన్నారు, బడుగు బలహీన వర్గాలకు పేద వర్గాలకు రూ.5లకే నిరంతరాయంగా అన్న సహాయం చేయడం మర్చిపోలేమని అన్నార్తులు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు శ్రీరాములు మహిళా అధ్యక్షురాలు రమణమ్మ రొద్దం మండల కన్వీనర్ నరహరి, నాయకులు చంద్రమౌళి, నరసింహులు, అశ్వర్థ నారాయణ, మంజునాథ్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

రహదారి ఆక్రమణలపై గ్రామస్థుల ఫిర్యాదు

విశాలాంధ్ర-ఓబులదేవరచెరువు: మండల కేంద్రం నుంచి బాబాసాహెబ్ పల్లి కి వెళ్లే రోడ్డు ఆక్రమణలు తొలగించి సిమెంట్ రోడ్డు నిర్మించాలని గ్రామస్థులు సోమ వారం తహసీల్దార్ అనంతాచారికి వినతిపత్రం అందజేశారు. చెరువు ప్రాంతంలో కొందరు స్థానికులు అక్రమంగా రోడ్డును ఆక్రమించి ఇంటి నిర్మాణాలు చేపట్టారని, దీంతో గ్రామానికి వెళ్లేదారిపై ఇష్టారాజ్యంగా ఇల్ల నిర్మాణాలు చేపట్టడంతో రహదారి కుదింపుకు గురైందన్నారు. ఆక్రమణలు తొలగించి గ్రామ రహదారి పనులు విస్తరిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు డీలర్ రాజారెడ్డి, పరిగి రంగారెడ్డి, డీలర్ బాబు, ఎం.ఎం. బాషు, లక్ష్మీనరసు, రామాంజులు, చిల్లర శ్రీనివాసులు, కర్ల జనార్ధన, మహ్మద్ రఫీ, హైదర్ అలీ, రాజేష్, వాటర్ మెన్ రాముప్ప, పాల్గొన్నారు.

14 నుంచి అతిరుద్ర మహా యజ్ఞం

విశాలాంధ్ర-పుట్టపర్తి: సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 14 నుంచి 25వ తేదీ వరకు ప్రశాంతి నిలయం సాయి కులవంత్ హాలులో సత్యసాయి మహాసమాధి వద్ద శతమానం విశ్వశాంతి లోక కళ్యాణం అతిరుద్ర మహాయోగం నిర్వహిస్తున్నట్లు అఖిల భారత సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షుడు నిమీష్ పాండే సోమవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యజ్ఞం ప్రపంచవ్యాప్తంగా ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుందన్నారు. సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమం లో సాయి ఉపదేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదివితే భవిష్యత్తు

విశాలాంధ్ర-రొళ్ల: విద్యార్థులు రానున్న పదవ తరగతి పరీక్షల్లో బాగా చదివి మంచి మార్కులు సాధించినప్పుడే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుంటారని ఎంఈఓ ఎన్.శ్రీధర్ పేర్కొన్నారు.సోమవారం అలుపనపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి ప్రీఫైనల్ పరీక్షలను తనిఖీ చేశారు. ప్రశ్నా పత్రాలను జవాబు పత్రాలను వాట్సాప్‌లో పంపడం లాంటిది జరగకుండా చూడాలన్నారు.

గజవాహనంపై స్వామివారి దర్శనం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కొత్తపేటలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల ఏడవ తేదీ నుండి 12వ తేదీ వరకు అష్టాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆలయ అభివృద్ధి కమిటీ, ప్రధాన అర్చకులు తిరుమల తిరుపతి సుదర్శనచార్యులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా 4వ రోజు విశ్వ కేశన ఆరాధన, యాగశాల ప్రవేశము, ద్వారా తోరణ, ధ్వజకుంబ పూజ, నిత్య శాంతి, మూలమూర్తి గాయత్రి హెూమాలు, పూర్ణాహుతి కార్యక్రమాలను అర్చకులు సుదర్శన చార్యులు వారి శిష్య బృందం నిర్వహించారు. అనంతరం స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించిన తర్వాత ప్రత్యేక పల్లకిలో పురవీధులలో గజవాహ నంపై ఊరేగించారు. గజవాహన దాతలుగా గాజుల విజయలక్ష్మి గాజుల నాగేంద్ర దాతలుగా నిర్వహించారు. ఉభయ సేవాకర్త దాతలకు వారి పేరిటన ప్రత్యేక పూజలను నిర్వహించి ఘనంగా కమిటీ వారు సన్మానించారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి రథాన్ని పట్టణ పురవీధుల గుండా ఊరేగిం చారు. అర్చకులు మాట్లాడుతూ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 12వ తేదీతో ముగుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపతి సచ్చిదా నంద దత్త జాన బోధ సభ ట్రస్టు కమిటీ సభ్యులు మేటికల కుళ్లా యప్ప, దత్త శివ, బేల్లే నాగప్ప, సాగా సురేష్, శంకర సంజీ వులు, రంగా, శీన, గుద్దటి రామాంజనేయులు పాల్గొన్నారు.

'ఆల్బెండ జోల్' మాత్రల పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని కె.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బి. గోపాల్ నాయక్ అధ్వర్యంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.ఎన్. చిట్టెమ్మ అధ్యక్షతన "ఆల్బెండ జోల్" మాత్రలు పంపిణీ చేశారు. డా. ఎన్.చిట్టెమ్మ మాట్లాడుతు 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఈ నెల 10 నుండి 17వ తేదీ వరకు మాత్రల పంపిణీ చేస్తామని, అవకా శాన్ని సద్వినియోగించుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్ర మంలో డా.ఎఎస్ షమీవుల్లా, డాక్టర్ ఎస్.పావని, డా.బి. త్రివేణి, ఎ.కిరణ్‌కుమార్, యం.భువనేశ్వరి, యం.పుష్పావతి, యం.సరస్వతి,

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 11, ఫిబ్రవరి 2025

హాస్టల్ స్థలాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర - ఉరవకొండ : అన్యాక్రాంతమవుతున్న గాంధీ హరిజన హాస్టల్ స్థలాన్ని కాపాడుకోవడం కోసం హరిజనులందరూ ఐక్యంగా కదిలి రావాలని గాంధీ హరిజన హాస్టల్ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. ఆందోళనకు సంబంధించిన కరపత్రాలను సోమవారం ఉరవకొండలో కమిటీ సభ్యులు విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ హాస్టల్ స్థలం అన్యాక్రాంతం అయినట్లు తమ దృష్టికి వచ్చిందని రికార్డుల్లో ఉన్న ప్రకారం తాము ఈనెల 17వ తేదీన ఉరవకొండ పట్టణంలో ఉన్న గాంధీ హరిజన హాస్టల్ స్థలం నందు స్థల పరిశీలన చేసి బౌండరీస్ కు కంచె వేయాలని తీర్మానించడం జరిగిందని దీనిపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే వారికి సంబంధించిన డాక్యుమెంట్స్ ను తాసిల్దార్ కార్యాలయంలో మరియు పోలీస్ స్టేషన్ వారికి సమర్పించవలసిందిగా కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమమునకు ఎటువంటి ఆటంకం చేయకూడదని పేర్కొన్నారు. ఈ అంశాలకు సంబంధించి ఉరవకొండ తాసిల్దార్ కు మరియు సిఐ మహానందికి విషయాలను తెలియజేస్తూ వినతి పత్రాన్ని అందజేయడం కూడా జరిగిందన్నారు. ఎంతో విలువైన స్థలాన్ని కాపాడుకోవడం కోసం మూడు మండలాల నుండి హరిజనులు పెద్ద సంఖ్యలు తరలిరావాలని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్తూ ఆనందరాజు, మీనుగ గోపాల్, ముస్తూరు ఎర్రిస్వామి, మీనుగా రామాంజనేయులు, కొనకొండ్ల చిన్న అంజనేయులు, తొండం చంద్రశేఖర్, మోపిడి వన్నూరుస్వామి, సింగారడి వీరప్ప, ఆమిద్యాల నారాయణస్వామి, లత్తవరం చంద్రశేఖర్, ఉరవకొండ అంజి, పెద్దన్న, చిన్న ముస్తూరు ఆంజనేయులు,రాగులపాడు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీలపై అక్రమ కట్టడాలు తొలగించేరా..?

- నిద్రమత్తులో పంచాయతీ సిబ్బంది
- పారిశుద్య కార్మికుల కష్టాలు వర్ణనాతీతం

విశాలాంధ్ర–శింగనమల : మండల కేంద్రంలో డ్రైనేజీ కాల్వల పై అక్రమాల కట్టడాలు కట్టినందున పారిశుద్య కార్మికులకు కష్టాలు తప్పలేదు, డ్రైనేజీలు నిండితే మురుగు నీరు అంతా రోడ్లపై ప్రవహిస్తుంది, డ్రైనేజీలపై అక్రమ కట్టడాలు కడితే డ్రైనేజీలలో కూడిక ఏ విధంగా చేయాలో పంచాయతీ కార్మికులకు సవాల్‌గా మారింది, పంచాయతీ సిబ్బంది, మొద్దు నిద్రలో ఉన్నారు అనడానికి, మండల కేంద్రంలోని డ్రైనేజీల పరిస్థితి ఉదాహరణగా తీసుకోవచ్చు, మండల కేంద్రంలో డ్రైనేజ్ కాల్వలపై అక్రమంగా పలువురు కట్టడాలతో పారిశుద్య కార్మికులు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారు.. కనీసం కాల్వలు శుభ్రం చేయడానికి పార కూడా పట్టడానికి అవకాశం లేకుండా అక్రమ నిర్మాణాలతో పడ రాని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొందరు జనరల్ స్టోర్స్ యజమానులు అక్రమంగా డ్రైనేజీలపై మెటికలు నిర్మించడం వల్ల మురుగు నీరు అంతా నిలబడి రోడ్లపై ప్రవహిస్తోంది, ఇప్పటికైనా అధికారులు మేల్కొని డ్రైనేజీలపై అక్రమగా నిర్మించిన వాటిని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర–కదిరి : నియోజకవర్గంలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడి మినీ అంగన్‌వాడి ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకావాలని సిడిపిఓ రాధిక తెలిపారు. సోమవారం ఐసిడిఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ 12తేది ఆర్డీఓ కార్యాలయంలో ఉదయం 10గంటలకు జరిగే ఇంటర్వ్యూలకు హాజరైయ్యే వారు తప్పకుండా అన్ని రకాల ఒరిజినల్ సర్టిఫికెట్లు తమ వెంట తీసుకరావాలని తెలిపారు.

విద్యుత్ సౌకర్యం కల్పించాలి

విశాలాంధ్ర–గుడిబండ : గుడిబండ మండలంలోని సిసిగిరి గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న నూతన ఎస్సీ కాలనీకి విద్యుత్ సౌకర్యం కల్పించాలంటూ సోమవారం మడకశిర తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లాస్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ చేతన్‌కు వినతి పత్రం అందజేసినట్లు తెలుగుదేశం పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్ తెలిపారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ చేతన్ సానుకూలంగా స్పందించి విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భోజరాజు తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో

విశాలాంధ్ర–నంబులపూలకుంట: స్థానిక కస్తూర్బా పాఠశాలను సోమవారం ఎంపిడివో అంజినప్ప ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలోని పలు రికార్డులను, పాఠశాల తరగతి గదులను, డిజిటల్ క్లాస్ బోధనలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం మెనూను, అక్కడ ఉన్న నీటి సౌకర్యాన్ని, టాయిలెట్‌లను, విస్తరణ అధికారితో పాటు పరిశీలించారు. అక్కడ అందుతున్న సౌకర్యాలను పాఠశాల విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ఆన్లైన్ అటెండన్స్ నమోదు, విద్యార్థులకు అందిస్తున్న ఆహారము మరియు సౌకర్యాలు, విద్యా బోధనలను మెరుగు పరుచుకోవలసిందిగా సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్ ఓ రిహానా,డాక్టర్ ఆనంద్ వర్ధన్ పాల్గొన్నారు.

గడ్డం రాజగోపాల్ భౌతిక దేహానికి నివాళి

విశాలాంధ్ర–ముదిగుబ్బ: ముదిగుబ్బ మండలం మద్దన్న గారి పల్లి చెందిన ప్రముఖ సామాజికవేత్త మానవతావాది గడ్డం రాజగోపాల్ యాదవ్ పాకాల మరణం పట్ల రాజకీయ సామాజిక వర్గాల తీవ్ర సంతాప వ్యక్తం అవుతుంది ఆయన భౌతిక దేహానికి ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలని కూటమి ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని తెలియజేశారు. అనంతరం ముదిగుబ్బమండలం రాఘవపల్లి గ్రామానికి చెందిన యువ రైతు, తెలుగుదేశం పార్టీ కార్యకర్త యోగానంద కొన్ని రోజుల క్రితం ఆత్మహత్య చేసుకోగా నేడు ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల పరామర్శించి ధైర్యంగా ఉండమని వారికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో తెదేపామండల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా కంబద రంగప్ప స్వామి పూలరథోత్సవం

విశాలాంధ్ర - అగళి : మండల సరిహద్దు ప్రాంతంలోని కర్ణాటక రాష్ట్రం తుమకూరు జిల్లా శిర నియోజకవర్గం మాగోడు లో వెలసిన శ్రీ కంబద రంగప్ప స్వామి పూలరథోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉత్సవ మూర్తిని రథంపై కూర్చోబెట్టి శాంతిహోమం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగారు. ఈ పూల రథోత్సవ వేడుకలు తిలకించడానికి ఆంధ్ర కర్ణాటక ప్రాంతాల నుంచి ఎక్కువ సంఖ్యలో భక్తులు హాజరై తమ మొక్కుబడులను తీర్చుకొన్నారు. ముఖ్యంగా ఆంధ్ర కర్ణాటక సరిహద్దు ప్రాంతాల ప్రజలు ఉదయం ఆరు గంటలకి కంబదరంగప్ప స్వామి దేవాలయం వద్దకు చేరుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టి అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

బాల్యవివాహాలు చేస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర–గుడిబండ: మండలంలోని రాళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్డిటి సంస్థ మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాలకుపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మడకశిర రీజినల్ డైరెక్టర్ మల్లికార్జున సిడిపిఓలు శాంతలక్ష్మి, నాగ మల్లేశ్వరి ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ బాలలు మన జాతీయ సంపద వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ప్రతి ఒక్కరిదని, అలాగే నేటి బాలలే రేపటి పౌరులు అన్నట్టుగా భవిష్యత్తులో ప్రతి ఒక్కరు అత్యున్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. బాల్య వివాహాలు చేయడం వల్ల మానసిక శారీరక ఒత్తిడికి గురి అవ్వడం ప్రసవ సమయంలో తల్లి బిడ్డ ప్రాణాలు కోల్పోతారని తెలిపారు. అలాగే బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం బాల్య వివాహాలు చేసిన వివాహానికి సహకరించిన హాజరైన ప్రతి ఒక్కరు శిక్షార్హులుగా పరిగణించి రెండు సంవత్సరాలు జైలు శిక్ష లక్ష రూపాయలు జరిమానా విధిస్తారని అవగాహన కలిగించారు. బాల్య వివాహాలు చేయాలని ప్రయత్నిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1098 లేదా 100కు సమాచారం అందించాలని తెలిపారు. ఆర్డిటి సంస్థ బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వ శాఖలతో కలసి ముందస్తు చర్యగా అన్ని ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలని ఏర్పాటు చేసి పిల్లలకు మరియు తల్లిదండ్రులకు ప్రస్తుత సమాజంలో పిల్లలకున్న సమస్యల పట్ల అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి మహిళా అభివృద్ధి విభాగం టీం లీడర్ ఆదినారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ కమలమ్మ, ప్రధానోపాధ్యాయులు భారతి, ఉపాధ్యాయులు లక్ష్మి,మంజుల, అంగన్‌వాడి కార్యకర్తలు శాంతి,లక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆల్బెండజోల్ మాత్రలు సంజీవిని

విశాలాంధ్ర–రొళ్ల: నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రులు పిల్లలకు సంజీవిలాంటిదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఏఎన్ఎం రేణుక,ఎమ్.ఎన్.పి ప్రియాంక పేర్కొన్నారు. వైద్యారోగ్య శాఖ ఏటా ఫిబ్రవరి 10న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం నిర్వహించారు. సోమవారం మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో,అంగన్వాడి కేంద్రాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మురళి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో, లక్ష్మి విద్యానికేతన్ పాఠశాలలో విద్యార్థులకు విద్యార్థినులకు అల్బెండజోల్ మాత్రలను ఆయా పాఠశాల ప్రధాన్యోపాధ్యాయులు ఏఎన్ఎం, ఆశ వర్కర్లు వారి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని పాఠశాలలో చదువుతున్న పిల్లలకు ఒకటవ సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు గల బాల, బాలికలకు అంగనవాడి కేంద్రాలలో ఉన్న పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.దిని వల్ల వారికి ఆకలి మందగించటం,రక్తహీనత పోషకాహార లోపం,నీరసంగా ఉండటం, విరోచనాలు వాంతులు,బరువు తగ్గడం బలహీనత, రక్తహీనత అజీర్ణం వంటి లక్షణాలు ఉన్నవారికి ఈ మాత్రలు నివారణ ఔషదామని దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

విశాలాంధ్ర–తలుపుల: దేశవ్యాప్తంగా 1 నుండి 19 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్స్ ఇవ్వడం జరుగుతా ఉంది. ఈ కార్యక్రమంలో భాగంగా తలుపుల మండలంలో ఉన్నటువంటి అన్ని ప్రైవేటు, ప్రభుత్వ, పాఠశాలలు అంగన్వాడి సెంటర్లు మరియు కళాశాలలో కలిపి 1 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లల సంఖ్య 6,961 ఉండగా, అందులో ఈరోజు 6,642 మందికి ఆల్బెండజోల్ టాబ్లెట్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించడం కొరకు ఆకస్మిక తనిఖీగా డిప్యూటీ జిల్లా వైద్యాధికారి డాక్టర్ నాగేంద్ర నాయక్ తలుపుల మండలాన్ని విజిట్ చేసి, పలు పాఠశాలలలో ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించడం జరిగింది. అంతే కాక డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ నాగేంద్ర నాయక్ మరియు తలుపుల వైద్యాధికారి డాక్టర్ అఫ్తాఫ్ పిల్లలకు నులిపురుగులపై అవగాహన కలిగిస్తూ, వ్యకిగత పరిశుభ్రత హాండ్ వాషింగ్ గురించి తెలియచేయడం జరిగింది. తలుపుల వైద్యాధికారి సమక్షంలో, వైద్యసిబ్బంది ఒక ప్రణాళికా బద్ధంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంను చక్కగా చేశారు అని డిప్యూటీ డీఎంహెచ్వో అభినందించారు. అంతే కాక ఈరోజు స్కూలుకు రాని పిల్లలకు మాప్‌అప్ దే ఫిబ్రవరి 17 వ తేదీ వేయాలని సూచించారు.

3డీ టెక్నాలజీతో అద్భుత ఆవిష్కరణ

విశాలాంధ్ర - జెఎన్టియు ఏ: త్రీడీ టెక్నాలజీతో అద్భుత ఆవిష్కరణ నాంది పలుకుతూ విద్యార్థులు రూపకల్పన చేశారని మదనపల్లి ఇనిస్టూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి యువరాజు పేర్కొన్నారు సోమవారం కళాశాలలో త్రీడీ ప్రింటింగ్ టెక్నాలజీపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసోసియేట్ ప్రొఫెసర్, హెడ్ డాక్టర్ ఎస్.బాస్కరన్ మార్గదర్శకత్వంలో, విద్యార్థులు ఆర్. మణికంఠ, ఆర్. నవీన్, ఆర్.రవికిరణ్ రెడ్డి, ఎస్.అరవింద్ యూ.మాబుసుభాన్ కేవలం 20,000 రూపాయల సరసమైన ధరకు "రామన్స్ ప్రకల్ప్ త్రీడీ ప్రింటర్" అనే వినూత్న క్యూబాయిడ్-రకం ప్రింటర్‌ను విజయవంతంగా అభివృద్ధి చేశారని ఆయన అన్నారు. అతి తక్కువ ధర తో త్రీడీ ప్రింటర్ అధిక నాణ్యత పనితీరు, అధునాతన లక్షణాలను అందిస్తుంది అని, దీని అత్యంత ముఖ్యమైన కార్యాచరణలలో ఒకటి ఆటో-పాజ్ ఫీచర్ అని అన్నారు. అవసరమైనప్పుడు ప్రింటర్ ఆటోమేటిక్ (స్వయంచాలకం)గా పనితీరును ఆపడానికి అనుమతిస్తుంది అని, వినియోగదారులు తుది ఉత్పత్తిని ప్రభావితం చేయకుండా సర్దుబాట్లు చేయడానికి,ఫిలమెంట్‌ను మార్చడానికి వీలు కల్పిస్తుంది అని అన్నారు.

మేఐ హెల్ప్‌యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు

విశాలాంధ్ర–యాడికి : యాడికి మండల కేంద్రంలో గత ఐదు సంవత్సరాలుగా స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్న మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారు సోమవారం అనాథ మృతదేహానికి అంత్యక్రియల కార్యక్రమం నిర్వహించారు. కొలిమిగుండ్ల మండలం పెద్దయంతర్ల గ్రామంలో గంగమ్మ గుడి వద్ద గత 22 సంవత్సరాలుగా గుడ్డి పెద్దక్క అనే ఆమె యాచన చేస్తూ జీవిస్తుండేది. గత పది రోజులుగా ఆమె అనారోగ్యంగా ఉండడంతో చుట్టుపక్కల స్థానికులు పాలు మజ్జిగ అందజేస్తూ చూసుకోవడం జరుగుతుండగా ఆమె సోమవారం రాత్రి మరణించారు. పెద్దయంతర్ల సర్పంచ్ సిరియపు రెడ్డి వెంకటేశ్వర రెడ్డి యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ మరియు వేడుకాపుర ఫౌండేషన్ వారికి సమాచారం ఇవ్వడం జరిగింది. సమాచారం తెలుసుకున్న వెంటనే ఫౌండేషన్ సభ్యులు యాడికి నుంచి పెద్దయేంతర్ల గ్రామానికి వెళ్లి గుడ్డి పెద్దక్క అంత్యక్రియలను పూర్తి చేయడం జరిగింది. ఈ అంత్యక్రియల కార్యక్రమానికి వైకుంఠ రథం మానవతా స్వచ్ఛంద సంస్థ పేరుసోముల వారు ఉచితంగా పంపించారు. ఈ అంత్యక్రియల కార్యక్రమంలో యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు చందగాని ధృవ నారాయణ, ప్రెసిడెంట్ బండారు బాలకృష్ణ, సెక్రటరీ ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, సభ్యులు సాయివరపు నాగరాజు,కావలి సుధాకర్ పాల్గొన్నారు.

"ఆల్బెండ జోల్" మాత్రల పంపిణీ

విశాలాంధ్ర–ధర్మవరం : పట్టణంలోని కె.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బి.గోపాల్ నాయక్ అధ్వర్యంలో, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్. చిట్టెమ్మ అధ్యక్షతన "ఆల్బెండ జోల్" మాత్రల పంపిణీ కార్యక్రమం జరిగింది. డా. ఎస్. చిట్టెమ్మ మాట్లాడుతు జాతీయ నులి పురుగుల నివారణను మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆరోగ్యవంతమైన 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఈ నెల 10 నుండి 17వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నారు అని తెలిపారు. అందరు ఇటువంటి అవకాశాన్ని సక్రమంగా సద్వినియోగించుకొని ప్రతి ఒక్కరు ఈ మాత్రలు ను వాడాలని, తమకుటుంబ సభ్యులను అందజేయాలని విద్యార్థులకు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డా.ఎఎస్ షమీవుల్లా, డాక్టర్ ఎస్. పావని,డా. బి. త్రివేణి, ఎ.కిరణ్ కుమార్, యం. భువనేశ్వరి, యం. పుష్పావతి, యం సరస్వతి, బి. ఆనంద్, మీనా, ధనుంజయులు తదితర బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో రికార్డులు ల్యాబ్ తనిఖీ

విశాలాంధ్ర–యాడికి : తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు చుక్కలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులు, ల్యాబ్ తనిఖీ చేశారు. ఆస్పత్రికి వచ్చిన ప్రతి జ్వరం వచ్చిన వారికి తప్పగా రక్తపరీక్షలు చేయాలని ల్యాబ్ టెక్నీషియన్ జ్యోతికి సూచించారు. గ్రామంలో 104ను సందర్శించి అక్కడికి వచ్చిన ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రత శ్రీనివాసులు తెలియజేశారు. అంగన్వాడీ స్కూల్‌లో మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. భోజనం చేసిన అరగంట తర్వాత ఆల్బెండ జోల్ టాబ్లెట్లు వేయమని అంగన్వాడీ టీచర్‌కు ఆశా కార్యకర్తకు శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సరస్వతి హెల్త్ అసిస్టెంట్ మేల్ మద్దిలేటి ఆశా కార్యకర్త రాజీ నాగేశ్వరి పాల్గొన్నారు.

పాఠశాల నిర్మాణానికి ఉచితంగా ఇసుక అందజేత

విశాలాంధ్ర–యాడికి: పట్టణంలోని నాలుగవ నంబరు పాఠశాల కాంపౌండ్ నిర్మాణానికి ఇసుక అవసరమని పాఠశాల ఉపాధ్యాయులు టిడిపి మండల కన్వీనర్ రుద్రమ నాయుడుకు సోమవారం తెలియజేయగా పాఠశాలకు రెండు ట్రాక్టర్ల ఇసుకను ఉచితంగా అందజేశారు. దీంతో ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేసి త్వరలో కాంపౌండ్ నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. టిడిపి మండల కన్వీనర్ రుద్రమ నాయుడు కుఉపాధ్యాయ సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు.

మాజీ ఎంపీటీసీ మృతికి నివాళి

విశాలాంధ్ర–యాడికి : యాడికి మండలం నిట్టూరు గ్రామంలో మాజీ ఎంపీటీసీ చాకలి రామాంజనేయులు అనారోగ్యంతో మృతి చెందాడు, యాడికి వైసీపీ మండల కన్వీనర్ సంజీవ రాయుడు, మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి, నగరూరు రుక్మానందరెడ్డి, గుడిపాడు రాముడు, తదితర వైసీపీ నాయకులు నిట్టూరు గ్రామానికి వెళ్లి రామాంజనేయులు మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని ఓదార్చారు.

ఘనంగా నేషనల్ డీ వార్మింగ్ డే..

విశాలాంధ్ర–ధర్మవరం: మండల పరిధిలోని దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కునుతూరు, గొట్లూరు నైరా పాఠశాలను, బత్తలపల్లి మండలం ఎంజే పిబిసి స్కూలులో ధర్మవరం డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ సెల్వియా సల్మాన్ నేషనల్ డి వార్మింగ్‌డే సందర్భంగా మాత్రలను విద్యార్థులకు పంపిణీ చేశామని మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పుష్పలత, దిలీప్‌కుమార్ తెలిపారు. విద్యార్థులలో నులిపురుగులు ఎలా వస్తాయి రాకుండా ఏమేమి జాగ్రత్తలు తీసుకోవాలి. అన్న విషయాలను విద్యార్థులకు తెలియ జేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు రాజశేఖర్ రెడ్డి, జైతుంబి, హెల్త్ అసిస్టెంట్లు ఆంజనేయులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో పండ్లు బ్రెడ్లు పంపిణీ

విశాలాంధ్ర–యాడికి: మండల కేంద్రంలోని, కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న ఆగాపే ఆశ్రమంలో పుట్లూరులో నివాసముంటున్న పెద్ద బాలి గారి బాలన్న తన భార్యయైన కుల్లాయమ్మ 21 వ వర్ధంతి నిమిత్తమై ఆశ్రమంలో ఉన్న వారికి బ్రెడ్లు, పండ్లు సోమ వారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుమారుడు సూర్యనారాయణ స్నేహితులు ఉపేంద్ర, కేశవ పాల్గొన్నారు. ఆశ్రమ నిర్వాహకుడు బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారికి కృతజ్ఞతలు తెలిపారు.

సైబర్ క్రైమ్‌పై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర–యాడికి: జిల్లా ఎస్పీ, తాడిపత్రి ఏఎస్పీ ఆదేశాలతో సైబర్ క్రైమ్ పై స్థానిక జేసీ దివాకర్ రెడ్డి కళాశాల విద్యార్థులకు సిఐ ఈరన్న ఏఎస్ఐ వెంకటేష్ అవగాహన సోమవారం కల్పించారు. ఫేక్ లోన్ యాప్స్, షేర్ మార్కెట్ మోసాలు, కొరియర్ మోసాలు, గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే వీడియో కాల్స్, ఆర్థిక నేరాలు వంటి వాటిపై అవగాహన కల్పించారు. ప్రజలు సైబర్ క్రైమ్ బారిన పడకుండా ఉండేందుకు ప్రజలను చైతన్యవంతులు చేయడానికి సైబర్ వాలంటీర్లుగా విద్యార్థులు రిజిస్టర్ చేసుకోవాలని సైబర్ వాలంటీర్‌గా ఏవిధంగా జాయిన్ కావాలి అనే విషయాలపై ఏఎస్ఐ వెంకటేష్ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ భాష తదితరులు పాల్గొన్నారు.